జోహార్ వైఎస్సార్

• వాడవాడలా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి • వార్డుల్లో సేవా కార్యక్రమాలు • ఘనంగా నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నేతలు

దివంగత ముఖ్యమంత్రి, మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి 76వ జయంతిని ఉత్తర నియోజకవర్గం లోని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టి వైఎస్సార్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.


సీతంపేటలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సంపంగి శ్రీనివాసరావు


వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంచుతున్న బానాల తరుణ్‌కుమార్


నక్కవానిపాలెం ఇందిరాగాంధీ పార్కులో దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు సమన్వయకర్త కేకేరాజు, వార్డు కార్పొరేటర్ సాది పద్మారెడ్డి, పేడాడ రమణికుమారి


కేర్ అండ్ లవ్ దివ్యాంగులకు అల్పాహారం ఏర్పాటు చేసిన రెయ్యి వెంకటరమణ


రైల్వేన్యూకాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న వార్డు అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్


49వ వార్డులో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న కేకే రాజు


ధర్మానగర్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న సిద్ధార్థరాజు, సొండి సురేష్ తదితరులు

సీతంపేట: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బోగవిల్లి గోవింద్ ఆధ్వర్యంలో సీతంపేటలో జరిగిన వేడుకల్లో సింహాచలం దేవస్థానం పాలక మండలి మాజీ సభ్యులు సంపంగి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం 100 మంది స్కూల్ పిల్లలకు నోట్ పుస్తకాలు, పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌ను పేదల సంక్షేమానికి పెద్దపీట వేసిన మహోన్నత వ్యక్తిగా సంపంగి శ్రీనివాసరావు కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతుబంతి హరికృష్ణ, సారిపిల్లి సంతోష్, సొనబోయిన సురేష్, మండూరి అప్పలరాజు, కొమ్ము నాగు, అండ్లూరి సూరిబాబు, బొమ్మాలి రవి, పప్పు ప్రసాద్, ముద్దాడ అశోక్, వియ్యపు సంతోష్, జమి సిద్ధు, కృపారావు, బోర గోవిందు, చంద్రశేఖర్, గట్టి కాశినాయుడు, రవీంద్ర, సురేష్, పాల్గొన్నారు.

44వ వార్డులో...

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు బానాల తరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం ప్రియదర్శిని ఓల్డేజ్ హోమ్‌లో వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మహాదాస్యం గోపి, బాధశ్రీను, పిడుగు వెంకట్, సన్యాసిరావు, యుగంధర్, తిరుపతి, మణి, సంతోష్, పోలిరాజు, చాణక్య, బషీర్ పాల్గొన్నారు.

➠ వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆడారి పారుపల్లి రవి ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం మూడుగుళ్ల వద్ద కేక్ కట్ చేసి అరటిపండ్లు, డ్రింకులు పంపిణీ చేశారు.

➠ వైఎస్సార్ సీపీ నాయకుడు జీవీ రవిరాజు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు ముఖ్య అతిథిగా పాల్గొని వృద్ధులకు వడ్డించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డేటి గంగామహేష్, రామకృష్ణారెడ్డి, శ్రీదేవి వర్మ, శశికళ, బొడ్డేపల్లి పద్మజ, కె.కుమార్, బాధ శ్రీనివాస్, పొన్నాడ కనకరావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

51వ వార్డులో ..

మర్రిపాలెం: పేదల ఆశాజ్యోతి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని 51వ వార్డులో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ వార్డు పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వార్డులోని వుడా కాలనీలో ఉన్న కేర్ అండ్ లవ్ ఆశ్రమంలో రక్షణ పొందుతున్న దివ్యాంగులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ముందుగా చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి అల్పాహారం వడ్డించారు. ఈ సందర్భంగా రెయ్యి వెంకటరమణ మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి ఎంతో మంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. అనంతరం 'జోహార్ రాజశేఖర్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బి. తిరుమలరావు, వరలక్ష్మి, ధర్మవతి, రాణి, వరహాలరాజు తదితర పార్టీ అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి నివాళి

మురళీనగర్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి కృషి చేసిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను 49వ వార్డులోని అల్లూరి సీతారామరాజునగర్‌లో ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ఆశయాలను తనయుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగించారని పేర్కొన్నారు. ముందుగా కేకే రాజు, అల్లు శంకరరావు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు, కార్యకర్తలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 49వ వార్డు అధ్యక్షులు అయినింటి రవికుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రొంగళి చంద్రమౌళి, పల్లా చైతన్య, శ్రీరాములు, జి.రామకృష్ణ, జి.ప్రశాంత్, కె.డిల్లీరావు, బి.రాజేష్, మస్తాన్, ఆర్.చిన్నరావు, బాబు, పి.నాగరాజు, ఎస్.వి.రమణ, బి.సూరిబాబు, జి.రాంబాబు, సంతోష్, నాయుడు, ఆర్.రామకృష్ణ, దేముడు, జి. వెంకటరావు, ఎల్.వి.సుధాకర్, కె.అప్పారావు, సబ్బవరపు శ్రీను, జి.సతీష్, ఎస్.కనక పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషిచేయాలి

కంచరపాలెం: జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు యడ్ల సిద్ధార్థరాజు ఆధ్వర్యంలో ధర్మానగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదల సంక్షేమానికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారని సిద్ధార్థరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో సొండి సురేష్‌కుమార్, దుప్పలపూడి శ్రీనివాస్, బద్రి, జమ్మి దాసు, కనకరాజు, కరుణ, అప్పలరాజు, వెంకటరెడ్డి పాల్గొన్నారు

➠ వైఎస్సార్ సీపీ 46వ వార్డు అధ్యక్షుడు బలిరెడ్డి గోవిందరాజు ఆధ్వర్యంలో కైలాసపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేనాపతి అప్పారావు, చిన్న, ఈశ్వరరావు, నర్సింగరావు, లావణ్య, సీతయ్యరెడ్డి పాల్గొన్నారు.

➠ వైఎస్సార్‌సీపీ 47వ వార్డు అధ్యక్షుడు కుందిరి సుకుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం పరిధిలోని కప్పరాడ ఆటోస్టాండ్, అరుంధతినగర్ ప్రాంతాలలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నార్త్ అధ్యక్షులు డి.లక్ష్మణ్, సీనియర్ నాయకులు, వీర రాఘవులు, సురేష్‌కుమార్, రమేష్, చందు, స్వామి, శ్రీను, ఉదయ్, రవి, బుల్లిబాబు, ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

మహానేత మనస్మారామి

తాటిచెట్లపాలెం: 24వ వార్డు పరిధిలోని నక్కవానిపాలెం, ఇందిరాగాంధీ పార్కులో వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేకే రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

42వ వార్డులో...

జీవీఎంసీ 42వ వార్డు పరిధిలోని రైల్వే న్యూ కాలనీలో గల లక్ష్మీగణేష్ ఆలయం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు వార్డు అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తల సహకారంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సయ్యద్ రియాజ్, గాలి ప్రసాద్, కంచు రమణమూర్తి, ఎస్. ప్రసాదరావు, వెలుగుల జగదీష్, బదుకొండ నాగమణి, ఎండి బిలాల్, మహ్మద్ హర్షద్, ఎండి హైదర్ ఆలీ ఖాన్, పి. శ్రీనివాస్, ఎం. స్వర్ణకుమారి, కార్యకర్తలు, అభిమానులు బ్రహ్మాజీ, శ్రీనివాస్, పాత్రుడు, వెంకటేష్, సురేష్, లోకేష్, నాని, ఇషాక్ వల్లి, సయ్యద్ అబ్రహాం, కనకమహాలక్ష్మి, కృష్ణవేణి, గీత, శైలజ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

యోగసిద్ధాంజనేయుడుకి సింధూర అర్చన


ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన యోగ సిద్ధాంజనేయుడు

మురళీనగర్: జాతీయ రహదారి సూర్యానగర్-2లోని యోగ సిద్ధాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో తెల్లవారుజాము నుంచే స్వామి వారికి విశేష పూజలు జరిపారు. అనంతరం సింధూరార్చన నిర్వహించారు. యోగసిద్ధాంజనేయుడి సన్నిధిలో భక్తులు సామూహికంగా సుందరాకాండ పారాయణం చేశారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి


సీతమ్మధారలోని యూనియన్ బ్యాంక్ ముందు సమావేశమైన బ్యాంకు ఉద్యోగులు

తాటిచెట్లపాలెం: బ్యాంకు యాజమాన్యాలు, కేంద్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, జాతీయ కార్మిక సమాఖ్య డిమాండ్లను బలపరుస్తూ బుధవారం దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆలిండియా బ్యాంకింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏఐబీఈఏ) పిలుపునిచ్చింది. సీతమ్మధారలోని యూనియన్ బ్యాంక్ శాఖ వద్ద ఈ సందర్భంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ జిల్లా బ్యాంక్ ఉద్యోగుల సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శి ఆర్. వసంతరావు మాట్లాడుతూ, ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రతీ బ్యాంక్ ఉద్యోగి, ఇన్సూరెన్స్ ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ఉద్యోగ నాయకులు కామేశ్వరి, సతీష్, మూర్తి, జిల్లా సమన్వయ సంఘం నాయకులు మహేంద్ర, కమలాకర్, ఈశ్వర్, పి.ఎస్.ఆర్.తో పాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

నక్కవానిపాలెంలో వేపచెట్టు నూకాలమ్మ పండగ

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 24వ వార్డు పరిధిలోని నక్కవానిపాలెంలో గ్రామదేవత వేపచెట్టు నూకాలమ్మ పండుగ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించారు. నక్కవానిపాలెం రామాలయం నుంచి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో గ్రామ కమిటీ పెద్దలు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

60 బస్తాల బియ్యం స్వాధీనం

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో 60 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. ఈ ఘటనపై ఎంవీపీ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎంవీపీ సీఐ జె.మురళికి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇసుకతోట కూడలిలో ఎంవీపీ పోలీసులతోపాటు టాస్క్‌ఫోర్స్ టీమ్ వాహనాల తనిఖీలు నిర్వహించగా పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న బొలెరో వాహనాన్ని గుర్తించారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 60 బస్తాల పీడీఎస్ బియ్యం పట్టుబడ్డాయి. వీటిని అక్రమంగా తరలిస్తున్న భీమిలి మండలం, గొల్లల తిమ్మాపురం ప్రాంతానికి చెందిన కొర్రై గోపాలకృష్ణను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వాహనంతోపాటు 60 బస్తాల (3 వేల కేజీలు) బియ్యం సీజ్ చేశారు. టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ భరత్‌కుమార్ రాజు, సర్కిల్ – 11 సివిల్‌సప్‌లైస్ ఇన్‌స్పెక్టర్ డి.జానకి పాల్గొన్నారు.

యువకుడు అదృశ్యం

ఎంవీపీ కాలనీ : ఎంవీపీ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త వెంకోజీపాలెంకు చెందిన డి.సన్నీడియోల్ (23) అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. నగరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సన్నీడియోల్ కొత్త వెంకోజీపాలెంలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 5న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంవీపీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆహార భద్రతకు ప్రాధాన్యం



విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కాంతారావు

మురళీనగర్: జాతీయ ఆహార భద్రత చట్టం–2013 అమలు, పర్యవేక్షణలో భాగంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు బి. కాంతారావు నగరంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. మురళీనగర్, పితాని దిబ్బ, దండు బజార్, జెండా వీధి, రామజోగిపేట, రైల్వే న్యూ కాలనీ, తాటిచెట్ల పాలెం ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ డిపోలు, పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ తనిఖీల్లో అనేక లోపాలను గుర్తించినట్లు తెలుస్తోంది. పితాని దిబ్బ రేషన్ డిపోలో స్టాక్ బోర్డు లేకపోవడంతో నిర్వాహకులకు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. జెండా వీధిలోని రెండు రేషన్ డిపోల్లో సరుకు వ్యత్యాసం ఉన్నట్లు గమనించి, డిపో నంబర్లు 130, 131లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైల్వే న్యూ కాలనీ 41వ నంబరు డిపోలో సరుకులకు సంబంధించిన రికార్డుల నిర్వహణ సరిగా లేదని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా, రైల్వే న్యూ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో 100 గుడ్ల వ్యత్యాసం కారణంగా ఐసీడీఎస్ అధికారులను చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మురళీనగర్ (మాధవదార) జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలించిన కాంతారావు, కోడిగుడ్ల నిర్వహణ రికార్డుల్లో వ్యత్యాసాన్ని గుర్తించి, దీనిపై చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అధికారులు ఎప్పటికప్పుడు పాఠశాలలు, అంగన్‌వాడీలు, రేషన్ డిపోలను పర్యవేక్షించి పథకాలను విజయవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ఇకపై ప్రతి మూడు నెలలకోసారి తనిఖీలు నిర్వహిస్తామని, ప్రభుత్వ పథకాల అమలు పట్ల అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, విజిలెన్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బస్ బే వద్ద రహదారి అధ్వానం


గురుద్వారా బస్‌బే వద్ద రహదారిపై ఏర్పడిన గొయ్యి

సీతంపేట: స్థానిక గురుద్వారా స్మార్ట్ బస్‌స్టాప్ వద్ద బస్ బే శిథిలావస్థకు చేరింది. బస్సు షెల్టర్ దగ్గర బస్సులు ఆగే చోట సుమారు అడుగు లోతు పెద్ద గొయ్యి ఏర్పడి రాళ్ళు పైకి వచ్చి ఉండటంతో బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బస్సులు ఈ గుంతలో పడటంతో కుదుపులకు లోనవుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. వర్షం కురిస్తే ఈ గొయ్యిలో నీరు నిలిచిపోయి పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీగా శంకర్రావు


శంకర్రావును అభినందిస్తున్న జాతీయ కార్మిక నాయకులు

తాటిచెట్లపాలెం: కేంద్ర కేబినెట్ నిర్ణయం ప్రకారం నూతనంగా ఏర్పడిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు సంబంధించి, సౌత్ కోస్ట్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా జాతీయ రైల్వే కార్మిక నేత, ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ కోశాధికారి సి.హెచ్. శంకర్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌ల సంయుక్త సమావేశంలో ఈయనను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడనున్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ప్రస్థానంలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్, వాల్తేర్ డివిజన్, డివిజనల్ కో–ఆర్డినేటర్ పి. రామమోహనరావు, జోనల్ ప్రెసిడెంట్ ఆర్.వి.ఎస్.ఎస్. రావు తెలిపారు. కార్యక్రమం లో ఆలిండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా, ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా కుంచుమాంబ ఉత్సవం

మురళీనగర్: మాధవధారలో కొలువైన కుంచుమాంబ అమ్మవారి ప్రధాన పండగ మంగళవారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మానవసేవే మాధవ సేవ సంఘం, శ్రీమాధవ యువజన సమాజం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదాలు అందించారు.

ఆక్రమణలకు అడ్డా


జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ వద్ద ఆక్రమించిన డెకరేషన్ సామగ్రి, మరొకవైపు డంపర్‌బిన్


పాఠశాల రోడ్‌లో ఆటోల పార్కింగ్



పాఠశాల గోడ వద్ద చెత్త సేకరించే బళ్లు

సీతంపేట: ప్రభుత్వ స్థలమంటే నిర్లక్ష్యం, ఎవరి అవసరాల కోసం వారు ఇష్టానుసారంగా ఉపయోగించుకోవడం సర్వసాధారణంగా మారింది. దీనికి నిదర్శనంగా జీవీఎంసీ 25వ వార్డు సీతంపేటలోని జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ముందున్న రోడ్డు ఆక్రమణలకు అడ్డాగా మారింది. పాఠశాల గోడ ముందు ఒకవైపు డంపర్‌బిన్, మరోవైపు డెకరేషన్ సామగ్రి, ఇంకోవైపు ఆటోల పార్కింగ్‌తో పాఠశాల రోడ్డు మొత్తం ఆక్రమణకు గురైంది. పాఠశాల గోడకు ఆనుకొని ఉంచిన డంపర్‌బిన్ నుంచి వస్తున్న దుర్వాసనతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డంపర్‌బిన్‌ను పాఠశాలకు దూరంగా పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారు. ఇప్పుడు ఏకంగా డెకరేషన్ సామగ్రిని పాఠశాల మార్గంలో పడవేశారు. అక్కడే పారిశుద్ధ్య సిబ్బంది చెత్తను సేకరించే బళ్లను కూడా ఉంచుతున్నారు. మొత్తంగా పాఠశాలకు వెళ్లే మార్గం అపరిశుభ్రంగా మారి, రోత పుట్టిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో 'నాడు–నేడు' పథకం కింద పాఠశాలను, పాఠశాల పరిసరాలను ఎంతో అభివృద్ధి చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చాక పర్యవేక్షణ కొరవడిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పాఠశాల పరిసరాలను మెరుగుపరచాలని కోరుతున్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

తాటిచెట్లపాలెం: ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతంపేట, రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న ఓ యువకుడు తీవ్ర మనస్తాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ద్వారకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సీతంపేట, రాజేంద్రనగర్‌లోని శ్రీ కుంజు అపార్ట్‌మెంట్‌లో తోట నాగరాజు తన భార్య, కుమారుడు రాహుల్ (20)తో కలిసి ఉంటున్నారు. నాగరాజు రైల్వేలో పనిచేస్తుండగా, ఆయన భార్య విజ్ఞాన్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. రాహుల్ గీతం కాలేజీలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రాహుల్ ఫ్యాన్ హుక్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విధులు ముగించుకుని ఇంటికి వచ్చిన రాహుల్ తల్లి కిటికీలో నుంచి చూసి తన కుమారుడు ఉరి వేసుకుని ఉండటం గమనించి వెంటనే తన భర్తకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అనంతరం ద్వారకా పోలీసులకు 112 కాల్ ద్వారా సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సమాజంపై విరక్తి కారణంగానే తన కుమారుడు రాహుల్ మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లిదండ్రులు పోలీసులకు తెలిపారు. దీంతో సీఐ రమణ ఆధ్వర్యంలో ఎస్ఐ ధర్మేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.